డీసీఎస్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మ రావు ను రేషన్ డీలర్ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు తబసమ్ అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీ ఎస్ ఓ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని రేషన్ డీలర్లు ప్రజలకు సకాలంలో సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి అధికారుల కు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సకాలంలో షాపులు తెరిచి బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై లో జిపిఎస్ టాకింగ్ నడుస్తుందని అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్ఠ చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూర ప్రకాశ్, పట్టణ అధ్యక్షులు వంగరి నాగరాజు, యాదగిరి, నారాయణ, కృష్ణ, యాదగిరి, నగేష్, బొజ్జ నరేందర్, నాగభూషణం, నారాయణ రెడ్డి, స్వామి, నర్సింలు, వెంకటేశం, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 26 మార్చి 2023

మృతుని కుటుంబానికి ఫోన్ ద్వారా పరామర్శ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కొమురవెళ్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ చింతల పర్శ రాములు, కొమురవెళ్లి, చేర్యాల మండలాల జర్నలిస్టులు గణేష్, అశోక్‌ల తండ్రి జోగయ్య(65) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఫోన్ ద్వారా మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెండు మండలాల జర్నలిస్టులు, పలువురు రాజకీయ నాయకులు శనివారం చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ లో పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జోగయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



నవ తెలంగాణ మిరుదొడ్డి

చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి స్నేహితులు తమకు తోచిన విధంగా సహకారాన్ని అందించారు. దివంగత ఎల్లగౌని రమేష్ తండ్రి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా 2003-2004 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు రూ.18 వేలు శనివారం ఆ కుటుంబానికి అందజేశారు. క్లాస్ మెంట్ కుటుంబం రోడ్డున పడకుండా స్నేహితులు ఆదుకోవడం తోటి స్నేహితులు మరియు దాతల సహకారంతో వారి కుటుంబానికి నేడు మిరుదొడ్డిలో వారు అండగా నిలవడంతో గ్రామస్తులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్వాక క కుమార్, రంగనమైన రాజు, చింతమడక యాదగిరి, మహేష్, బాలకిషన్, కనకయ్య, స్వామితోపాటు తదితరులు ఉన్నారు.

కోహెడ గ్రామపంచాయతీలో 29న వేలంపాట

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో వారసంత, గ్రామపంచాయతీ పాత భవనాలు, నూతన భవనాల సముదాయాన్ని అద్దె కోసం ఈ నెల 29న వేలం వేయనున్నట్లు సర్పంచ్ పెర్యాల నవ్య దెవేందర్‌రావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 29న అంగడి వేలంతో పాటు, గ్రామపంచాయితి 3 పాత భవనాలతో పాటు 12 నూతన షెటర్లను కిరాయికి ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తామన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని సూచించారు. అలాగే రూ. 50 వేల డీడీని తీసి ముందుగా గ్రామపంచాయితిలో సమర్పించాలని సూచించారు. వేలంలో దక్కించుకున్నవారు నాలుగవ వంతు రూపాయలను వెంటనే చెల్లించాలన్నారు. ఏప్రిల్ 1 నుండి 31 మార్చి 2024 వరకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా స్వయంపాలన



నవ తెలంగాణ మిరు దొడ్డి

రుద్రారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయం పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగామారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రభుదాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి జీవితంలో ఎంతో ఉన్నతస్థానానికి చేరుకోవాలని అన్నారు.

రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నేతాజీ నగర్‌లో టీయూ ఎఫ్ ఐ డి సి గ్రాంట్ రూ. 20 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న శనివారం భూమిపూజ చేశారు. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధుల తో పనులు చేస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ లు కొంకటి నళినీ దేవి , ఐలేని శంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ డాక్టర్ రవి ,కమిషనర్ రాజ మల్లయ్య , ఏ ఇ, సాయి ప్రణీత్ పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

నవ తెలంగాణ-దుబ్బాక

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. దుబ్బాక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలైన వాగ్దేవి, ఎస్ ఆర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం జరిగిన ఫిజిక్స్-1,ఎకనామిక్స్-1, ఒకేషనల్ పరీక్షలకు 849 మంది విద్యార్థులకు గాను 794 మంది పరీక్షలు రాయగా 55 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

కొండపాకలో భారీ వర్షం





నవ తెలంగాణ కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ వెలికట్ట కొండపాక తదితర గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది ఈ సందర్భంగా పలు గ్రామాల్లో గాలులకు చెట్లు విరిగి రోడ్లపై అదేవిధంగా విద్యుత్ వైర్లపై పడ్డాయి దీంతో రాకపోకలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

జన చైతన్య యాత్రకు..
జన జాతర



- దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డికి భారీ బైక్ ర్యాలీ
- సంగారెడ్డి, మెదక్‌లో కదం తొక్కిన కామ్రేడ్స్
- రెపరెపలాడిన ఎర్రజెండాలు..సభలకు తరలొచ్చిన జనం
- బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీల మద్దతు
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రమాదాన్ని విప్పిచెప్పిన నేతలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) చేపటిన జన చైతన్య యాత్ర జన జాతరగా సాగింది. యాత్రలో కామ్రేడ్స్ కదం తొక్కారు. ఎర్రజెండాలు రె పరెపలాడాయి. కార్మికులు, కర్షకులు, యువకులు, మహిళలు తరలివచ్చారు. వేలాది మంది ఎర్రచొక్కాలు ధరించి మోటర్ బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. శనివారం రామాయంపేట, మెదక్, నర్సాపూర్, దౌల్తాబాద్, సంగారెడ్డిలో కొనసాగిన యాత్రకు జనం నుంచి అపూర్వ ఆధరణ లభించింది. బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ లాంటి పార్టీలు సీపీఐఎం యాత్రకు మద్దతు తెలిపారు. ఆ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు యాత్రలో పాల్గొని ప్రసంగించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద, కార్పొరేట్ విధానాల ప్రమాదాన్ని ప్రజలకు విప్పి చెప్పారు. బీజేపీని గద్దెదించేందుకు ఐక్యంగా పోరాడుతామంటూ పిడికిలి బిగించారు.

సంగారెడ్డిలో కదం తొక్కిన కామ్రేడ్స్

మెదక్ జిల్లాలో కొనసాగిన యాత్ర నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి జిల్లాలోని దౌల్తాబాద్‌కు సాయంత్రం చేరుకుంది. సంగారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ సెంటర్‌లో వేలాది మంది రెడ్‌షర్ట్ ధరించి ఎర్రజెండాలు చేతబూనిన కార్యకర్తలు, నాయకులు యాత్ర బృంద నాయకుల్ని పూలు చల్లుతూ ఆహ్వానించారు. ఎర్ర కండువాలు కప్పి సన్మానించారు. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు సీపీఐఎం యాత్రకు మద్దతు తెలిపారు. వివిధ కంపెనీలక చెందిన వేలాది మంది కార్మికులు బృంద నాయకులకు తమ సమస్యలపై వినతి పత్రాలిచ్చారు. అక్కడి నుంచి మోటర్ బైక్‌ర్యాలీ ప్రారంభమైంది. క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలు క్యూ పద్ధతిలో బైక్‌ర్యాలీగా సంగారెడ్డి వరకు వచ్చారు. బృంద నాయకులు ఓపెన్‌టాప్ జీపులో ముందు రాగా వెనకాల వేలాది మంది రెడ్‌టీషర్ట్ ధరించి ఎర్రజెండాల రెపరెపల మధ్య ర్యాలీగా వచ్చారు. యాత్రకు ఆయా గ్రామాలు, కంపెనీల వద్ద కార్మికులు, జనం అభివాదం చేశారు. యాత్ర బృంద నాయకులు జాన్‌వెస్లీ, చుక్కరాములు, టీ.సాగర్, రమా, రమణ, ఆర్.వెంకట్రాములు, ధర్మానాయక్, విజయ్, రవి, శోభన్‌నాయక్, పద్మలతో పాటు సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు బాస్కర్, రాష్ట్ర నాయకులు జే.వెంకటేశ్, జే.మల్లిఖార్జున్ సంగారెడ్డి అంబేద్కర్ విగ్రహాసెంటర్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. సంగారెడ్డి సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షతన జరిగిన సభలో వెంకట్, చుక్కరాములు, జాన్‌వెస్లీతో ప్రసంగించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం సభలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సభకు కార్మికులు, మహిళలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువకులు, దళితులు, గిరిజనులు, వృత్తిదారులు వేలాదిగా తరలి వచ్చారు. నాయకుల ప్రసంగాల్ని ఆసక్తిగా విన్నారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ.మల్లేశం, అతిమేల మాణిక్, జి.సాయిలు, కే.రాజయ్య, నర్సింహ్మారెడ్డి, రామచంద్రం, నాయకులు ఎం.యాదగిరి, యాదవరెడ్డి, అశోక్, మంగ, బాగారెడ్డి, చిరంజీవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో ఉత్సాహం నింపిన యాత్ర

సీపీఐఎం జన చైతన్య యాత్ర శనివారం మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కొనసాగింది. ఉదయం కామారెడ్డి నుంచి మెదక్ జిల్లాలోని రామాయంపేట మండలంలోని దామరచెరు లంబాడీతండ చౌరస్తాకు యాత్ర చేరుకుంది. మెదక్ జిల్లాకు చెందిన సీపీఐఎం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరిన యాత్ర రామయంపేట మీదుగా మెదక్‌కు చేరుకుంది. స్థానికంగా సీపీఐఎం శ్రేణులు స్వాగతం పలికారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సెంటర్‌లో నిర్వహించిన సభకు జనం భారీగా తరలివచ్చారు. ఈ సభలో యాత్ర బృంద నాయకులు జాన్‌వెస్లీ, చుక్కరాములు, టీ.సాగర్, ఎస్.రమా మాట్లాడారు. కేంద్రలోని బీజేపీ మతోన్మాద వైఖరి, కార్పొరేట్ అనుకూల విధానాల్ని ఎండగడుతూ పలు విషయాల్ని ప్రజలకు వివరించారు. సీపీఐఎం యాత్రకు బీఆర్ఎస్‌కు చెందిన మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాలిక్ మద్దతు తెలిపారు. సభలో మాట్లాడారు. బీజేపీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేద్దామని ప్రకటించారు. భోజనం తర్వాత యాత్ర మెదక్ నుంచి బయలుదేరి నర్సాపూర్‌కు చేరుకుంది. స్థానికంగా సీపీఐఎం కార్యకర్తలతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీపీ నర్సింగ్‌రావు, ఇతర నాయకులు కాటం బిక్షపతి, గుండె అంజయ్య, బీఎస్పీ జిల్లా కార్యదర్శి శాంతన్న, పెద్దచింతకుంట సర్పంచ్ శివకుమార్, యాదగౌడ్ యాత్రకు స్వాగతం పలికారు. మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు. సీపీఐఎం శ్రేణులు బాణసంచా పేల్చారు. జన చైతన్య యాత్ర మెదక్ జిల్లా సీపీఐఎం శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, కార్యదర్శి వర్గ సభ్యులు బసరాజు, నర్సమ్మ, బాలమణి, మహేందర్‌రెడ్డి, మల్లయ్య నాగరాజు, సర్దార్, సంతోష్, ప్రశాంత్, బాగయ్య పాల్గొన్నారు.



























ఎస్సీ ఎస్టీలపై దాడులపై తక్షణమే స్పందించాలి



నవతెలంగాణ మెదక్ రూరల్

ఎస్సీ, ఎస్టీలపై దాడులు దౌర్జన్యాలకు సంబంధించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్సి, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరితగతిన కేసును ఇన్వెస్టిగేషన్ చేసి ప్రాథమికంగా 25 శాతం నష్టపరిహారం ఇప్పించాలని సూచించారు. కేసును 60 రోజులలోగా పరిష్కరించకపోతే బలహీనపడే అవకాశముందన్నారు. ఛార్జ్ షీట్ దాఖలు చేసి క్లియర్‌గా ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. ఎస్సి, ఎస్టీ లపై దాడులకు సంబంధించి వివిధ సెక్షన్‌ల కింద 47 రకాల కేసులు నమోదు చేయడానికి, నష్టపరిహారం అందించడానికి చట్టం రక్షణ కల్పించిందన్నారు. కేసు తీవ్రతను బట్టి ప్రాథమికంగా ఎఫ్.ఐ.ఆర్. నమోదు స్థాయిలో బాధితులకు 25 శాతం, చార్జిషీట్ దాఖలు లో 50 శాతం, కోర్టు విచారణ పూర్తైన పిదప మరో 25 శాతం నష్టపరిహారం అందించబడుతుందన్నారు. జిల్లాలో ఎస్సి, ఎస్టీ దాడులకు సంబంధించి గత జులై నుండి ఇప్పటి వరకు 25 కేసులు నమోదు కాగా అందులో అందులో 11 కేసులపై చార్జి షీటు దాఖలు చేశామని, మరో 14 కేసులు న్యాయస్థానంలో విచారణలో ఉన్నాయన్నారు. ఇందులో 23 కేసులకు సంబంధించి బాధితులకు ప్రాథమిక విచారణ, చార్జిషీట్ స్థాయిలో 20 లక్షల 25 వేల నష్టపరిహారం మంజూరు చేశామన్నారు. మరో రెండు కేసులలో కుల ధ్రువీకరణ పత్రం జారీకి తహసీల్దార్ కు తగు ఆదేశాలిస్తామని, మరో కేసులో బాధితుల నుండి సమాచారం సేకరించి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని సూచించారు. ఇంటి పక్కల గొడవలు, పక్కపక్క పొలాల సమస్యలు వంటి చిన్న చిన్న కేసులలో సాధ్యమైనంత వరకు మనస్పర్థలకుపోకుండా పరిష్కరించే దిశగా పోలీసులు కృషి చేయాలని సూచించారు. బాధితుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, వారు ఇచ్చే ఫిర్యాదులను స్వీకరించి 60 రోజులలోగా ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. చార్జీ షీట్ సమయంలో ఆధారాలు పక్కాగా సేకరించాలని, సంగారెడ్డి కోర్టులో పెండింగులో ఉన్న 136 కేసుల సత్వర హియరింగ్‌కు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో టచ్‌లో ఉండాలన్నారు. భూ వివాద సమస్యలు మినహా మిగతా కేసులలో సత్వరమే ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ , డిఎస్పీ సైదులు, ఆర్.డి.ఓ. సాయి రామ్, డీఎస్ డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, బిసి అభివృద్ధి అధికారి కేశూరం, డి.టి.ఓ. చిన సాయిలు, డాక్టర్ నవీన్, విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం



నవ తెలంగాణ- గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదామని, జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్లయ్య అన్నారు. జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌ను శనివారం ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచేశారన్నారు. లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తానని ఎన్నికల ముందు చెప్పి మోసం చేశారన్నారు. దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. చివరికి న్యాయవ్యవస్థను కూడా తన అధీనంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థ ఆర్ఎస్ఎస్ నాయకులతో నింపి రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారన్నారు. మతసామరస్యాన్ని కాపాడుకునేందుకు కృషి చేద్దామన్నారు. సీపీఎం గజ్వేల్ మండల కార్యదర్శి సందీటి రంగారెడ్డి, నాయకులు గుండు ఐలయ్య ఏనుముల కనకయ్య పాల్గొన్నారు.

కామ్రేడ్ ఎల్లయ్య ఆశయ స్ఫూర్తితో పోరాడాలి



నవతెలంగాణ-చేర్యాల

స్వాతంత్ర్య సమరయోధుడు, అమర జీవి, కార్మిక వర్గ నాయకులు కామ్రేడ్ అవుశెర్ల ఎల్లయ్య ఆశయ స్ఫూర్తితో నేటి పాలకుల విధానాలపై యువత పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఎల్లయ్య 33 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి సభలో యాదవ రెడ్డి మాట్లాడుతూ దొరల, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా చేర్యాల ప్రాంతంలో జరిగిన పోరాటంలో ఎల్లయ్య సేవలు మరువరానివని అన్నారు. ఆయన చేసిన సేవలను చేర్యాల ప్రాంత కమ్యూనిస్టులు, ప్రజలు స్మరించుకుంటారని తెలిపారు. చేర్యాల ప్రాంత వెనకబాటుకు కారకులైన నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, మాజీ పట్టణ కార్యదర్శి పొలోజు శ్రీహరి, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల నర్సిరెడ్డి, నాయకులు ఎస్ డి.అజ్జర్, బోయిని మల్లేశం, బి. పల్లి రమ, నూర్బీ, కొంగరి శ్రీధర్, ఇప్పకాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశారు. ఎంపిపి బాలేశం గౌడ్, ఆత్మకమిటి చైర్మెన్ రంగారెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్, ఎంపిటిసి ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్యాదర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు,, కొండపోచమ్మ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

కృంగుతున్న సిద్దిపేట రింగు రోడ్డు



నవతెలంగాణ-తొగుట

ప్రజల సౌకర్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణం చేస్తుంది. శనివారం గత కొన్నేళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో తుక్కాపూర్ గోదాం వద్ద మొదలు కొని గణపూర్ వరకు పంచాయతీ రాజ్ నిధుల ద్వారా రోడు నిర్మాణం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం అన్ని పట్టణాలకు, నగరాలకు రింగు రోడ్లను నిర్మాణం చేస్తుంది. ఇదే క్రమంలో సిద్దిపేట పట్టణం చుట్టూ నాలుగు జాతీయ రహ దారుల కలుపుతూ రూ.160 కోట్లతో వ్యయంతో దాదాపు 55 కిలో మీటర్ల రింగు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణం పూర్తి చేసి జనవరి లో బిటి రోడు నిర్మాణం చేశారు. తుక్కాపూర్ గోదాం నుండి గణపూర్ వరకు రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం దాదాపు 4 వందల మీటర్ల రోడు నిర్మాణం పూర్తి కాలేదు. ప్రస్తుతం ఇందులో ఒక బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. రెండవ బ్రిడ్జి నిర్మాణం పనులు కొనసాగుతుంది. తుక్కాపూర్ శివారులో 2 వందల మీటర్ల పొడవు కలిగిన రోడు కృంగిపోయిం ది. అదేవిధంగా బిటి రోడు సైతం బీటలు వారింది. ఒక వైపు నిర్మాణం పనులు కొనసాగుతున్న సమ యంలో, బిటి నిర్మాణం చేసిన రెండు నెలలకే కృంగి, బిటి రోడుకు బీటలు వారడంతో రోడు నాణ్యత లోపంగా నిర్మాణం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-వర్గల్

అపార పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని వర్గల్ మండలం గిర్మాపూర్ నాచారం సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. పోషణ పక్షం కార్యక్రమం పురస్కరించుకుని శనివారం పలు పోషకాహారాలపై చిరుధాన్యాలు మిల్లెట్స్ పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం నందారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ టీచర్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ పక్షం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలను క్రమంగా తినాలని దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని అన్నారు. వీటిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల డయాబెటిస్, కిడ్నీ, బీపీ, గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఉప సర్పంచ్, ఏఎన్ఎం, గర్భిణీలు, ప్రజలు, బాలింతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ రాయపోల్: చిరుధాన్యాలు వినియోగించని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం ఎంతో మేలని గొల్లపల్లి అంగన్వాడి టీచర్ నరసమ్మ అన్నారు. శనివారం రాయపోల్ మండలం గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు అవగాహనపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ పక్వాడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. చిరుధాన్యాల వాడకం పెంచాలని దేశాన్ని ఆరోగ్య భారత్ గా మార్చాలని అన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత వాటి వలన కలిగే ఆరోగ్యకరమైన లాభాల గురించి, చిరుధాన్యాలు వాడకపోతే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి అధిక మొత్తంలో వాడేటట్టు ప్రోత్సాహం కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్య, ఆయమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.









మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్క్వాస్ గుర్తింపు

నవతెలంగాణ-మునిపల్లి



జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం ఎన్క్వాస్ సర్వేలో మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రథమ స్థానం దక్కింది. జిల్లాలోనే 92.4 శాతం స్కోరుతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రథమ స్థానం, సదాశివపేట మండల ంలోని ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 88.4 స్కోరుతో ద్వితీయ స్థానంలో నిలిచాయి. పేషంట్స్ రైట్స్, సర్వీస్ ప్రొవిజన్, ఇన్ పుట్స్,సపోర్ట్ సర్వీసెస్,ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్, అవుట్ పుట్ సర్వీసెస్ వంటి వాటిల్లో ఈ ఆరోగ్య కేంద్రాలు ముందంజలో ఉన్నాయి. ఇందుకుగాను ప్రతి ఏటా మూడు లక్షల రూపాయలు మూడేండ్ల పాటు మొత్తంగా తొమ్మిది లక్షల రూపా యలను ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయి. జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం ఎన్క్వాస్ సర్వేలో ప్రథమ స్థానం దక్కడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సంధ్యారాణి,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

గీతంలో ఈనెల 27న టెడ్ఎక్స్

నవతెలంగాణ-పటాన్‌చెరు

టెడ్ ఎక్స్ గీతం హైదరాబాద్(రుద్రారం) కార్యక్రమ నిర్వహణకు గీతం హైదరాబాద్ ప్రాంగణం సిద్ధమవుతోంది. 'రివైండ్ ది మిలీనియం' ఇతివృత్తంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తినిచ్చే అంతర్ దృష్టి ఆలోచనలను ఒకచోట చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు విశ్వవిద్యాలయ వర్గాలు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రఖ్యాత భారతీయ చలనచిత్ర దర్శకుడు, నిర్మాత, నటుడు గౌతం వాసుదేవ్ మీనన్, ఫ్యాషన్ డిజైనర్, సస్టైన్కీర్ట్ వ్యవస్థాపకురాలు, ఏకమ్ లెర్నింగ్ సెంటర్ సహ వ్యవస్థాపకురాలు శిల్పా రెడ్డి,ప్రసిద్ధ చిత్రకారుడు సజ్జాద్ షాహిద్, స్కిప్పి ఐస్ పాప్స్ వ్యవస్థాపక జంట రవి-అనుజా కబ్రాటీ తెలుగు-ఆంగ్ల పాటల రచయిత, ఇండీ సంగీత కళాకారుడు నితీష్ కొండపర్తి, ప్రముఖ భరతనాట్య నృత్యకారిణి సవిత శాస్త్రి తదితరులు టెడ్ ఉపన్యాసాలు చేయనున్నారని తెలిపారు.ఆలోచనలను ప్రేరేపించే కేంద్రీకృత చర్చలు, విస్తృత శ్రేణి విషయాలపై లోతైన అవగాహన కోసం దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్లు నమోదు, రుసుము తదితర వివరాల కోసం రిద్ధి (8790408465) లేదా లోకేష్ (9394843115)ని సంప్రదించాలన్నారు.



పంచాయతీలకు జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని చీకుమద్దూర్, హత్నూర, మధుర, మల్కాపూర్, దౌల్తాబాద్, నవాబ్‌పేట, నాగారం, కోనంపేట్, కొత్తగూడెం, పల్పనూరు, తుర్కల ఖానాపూర్ గ్రామాలు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస పురస్కార అవార్డులకు ఎంపికయ్యాయి. ఆయా గ్రామాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలను సర్పంచ్‌లకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వావిలాల నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మెన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ హత్నూర మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

న్యాల్‌కల్‌లో రేపు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రేపు(సోమవారం) నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని.. సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో విధిగా హాజరు కావాలన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కౌన్సిలర్ వి.నిహారిక-వరప్రసాద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పాత మున్సిపల్ ఆఫీస్ ముందు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతి రోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందుకు వచ్చిన ఆటో యూనియన్ సభ్యులను అభినందించారు. కౌన్సిలర్ గోపాలమ్మ, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తిరుమలేష్, వెంకటయ్య, తిరుపతి, లక్ష్మన్, బాలకృష్ణ, లక్ష్మణ్, శైలేష్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



నీలం మధు చొరవతో బోరు ఏర్పాటు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో ప్రజల నీటి సౌకర్యార్థం బోర్ వేయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్‌కు విజ్ఞప్తి చేయగా.. ఆయన వెంటనే స్పందించి బోర్ వేయించినట్టు ఎన్ఎమ్ఆర్ యువసేన ప్రతినిధులు సుంకర మహేష్, జిన్నారం ఎన్.ఎం.ఆర్ యువసేన నాయకులు వినోద్ తెలిపారు. బోర్ వేయించి మోటర్ బిగించి స్థానిక ఎస్సీ వాడలో నీటి సౌకర్యం కల్పించినందుకు వారు నీలం మధుకు కృతజ్ఞతలు తెలిపారు. బోరు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన త్వరలో హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్ యువసేన వినోద్ బృందం, స్థానికులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హత్నూర

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గోవు మల్లేశం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షులు నాగ ప్రభు గౌడ్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నదని మండిపడ్డారు. అనంతరం ఎంపీడీవో శారదదేవికి వినతి పత్రం అందజేశారు. పారిశుధ్య కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ఎస్సీ మోర్చా సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వరిగుంతం శంకర్, కమలాకర్, జిల్లా నాయకులు సతీష్ యాదవ్, పంచాయతీ కార్మికులు వెంకటయ్య, ఎల్లయ్య, అమృత, శివయ్య, నరేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు



మల్లన్న స్వామి ఆలయంలో వైస్ ఎంపీపీ పూజలు

నవతెలంగాణ-జిన్నారం

హత్నూర మండల శివారు ప్రాంతమైన కొత్తగూడెం గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ బృందం పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్న స్వామికి తమ మొక్కులు ముడుపులు చెల్లించుకున్నారు.

హత్నూరకు చేరిన జనచైతన్య యాత్ర

- ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు ప్రజా, కార్మిక సంఘాలు

నవతెలంగాణ-హత్నూర



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 24న నిజామాబాద్‌లో ప్రారంభమైన జన చైతన్య యాత్ర శనివారం మండల పరిధిలోని దౌల్తాబాద్‌కు చేరుకుంది. ఈ యాత్రకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్మిక, ప్రజా సంఘాల నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొని జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. ముందుగా యాత్ర రథసారథులైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు జాన్ వెస్లీ, చుక్క రాములు, సాగర్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. అనంతరం మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలనను సాగిస్తున్నదని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్య అవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ.. కార్మిక చట్టాలను తుంగలు తొక్కిన ఘనత బీజేపీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ యాత్రకు బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రమా, వెంకట్ రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజ్ , జెడ్పీటీసీ ఆంజనేయులు, మండల పరిషత్ అధ్యక్షులు వావిలాల నరసింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, హత్నూర ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ దుర్గా రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు కిషన్ రావు, విట్టల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కిషోర్, సతీష్, అజ్మత్ అలీ, నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి





నవతెలంగాణ-కల్హేర్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల రెడ్డి అన్నారు. మండలంలోని మాసన్‌పల్లి వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్ మండల కార్య కర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాటా్లడారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో బీఆర్ఎ స్‌ను బలోపేతం చేసి.. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్యం పరిచేందుకు ఆత్మీయ సమ్మేళ నాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రోజురోజుకి శృతి మించుతున్న బీజేపీ, కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టి.. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుబీమా, రైతుబంధు, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, దళితబంధు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అనేక సంక్షేమ పథకాలతో గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కార్యకర్తలు విభేదాలన్నీ విస్మరించి పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీల, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఆత్మ చైర్మెన్, మండలాధ్యక్షుడు రామ్ సింగ్, కోఆప్షన్ సభ్యులు అలీ.రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్‌లు సంగారెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్, డిసి జిబి చైర్మెన్ నరేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు గని, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సాయిబాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

మార్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే సాయిలుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



నవతెలంగాణ-కంగ్టి

నేడు తెలంగాణలో ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతున్నదని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు తడ్కల్‌లో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అదనపు గదుల నిర్మాణం కోసం రూ.92 లక్షల 66వేల నిధులు మంజూరు చేసి భూమిపూజ చేశారు. అనంతరం తడ్కల్, పాఠశాల భవన నిర్మాణానికి మనఊరు మన బడికింద రూ.కోటి ముప్పైలక్షలు, గ్రామంలో సీసీరోడు కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు యాభైలక్షలు, ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.20లక్షలు మంజూరు చేసి పనుల ప్రారంభం కోసం భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దడానికి.. మన ఊరు మనబడి ద్వారా సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. మండలానికో మైనార్టీ, గిరిజన, ఎస్సీ గురుకులాలు ఏర్పాటు చేశారని.. సన్నబియ్యంతో పాటు పండ్లు, గుడ్లు, మాంసం వంటి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు ఏప్గి గంగారాం, సర్పంచ్ మనోహర్ రావు, నాగన్న షెట్కర్, మణిక్ రెడ్డి, రాజుపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా పేరిట కుట్ర
- జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట



కాంగ్రెస్ నేత, రాహుల్ గాంధీ పై బీజేపీ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అందోల్, జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం కుట్రలో భాగమే నన్నారు. నరేంద్ర మోడీ పీఎం అయిన తర్వాత ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ చేస్తున్న దాడికి దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారి గొంతు నొక్కడం బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న భయంతో ఇలాంటి చిల్లర రాజకీయాలకు పూనుకుందన్నారు. బీజేపీ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన మాటలను ఆసరాగా తీసుకొని పరువు నష్టం దావా పేరిట రాహుల్ గాంధీ పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ఇలాంటి కుట్రలకు భయపడదన్నారు. బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి శనివారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొల్లారం మున్సిపాలిటీకి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 1,60,000 రూపాయల విలువైన చెక్కులను ప్రభాకర్ (జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు) మరియు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎం.పీ.టీ.సీ వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్ గోపాలమ్మ, జిల్లా కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, నాయకులు వెంకటయ్య, లక్ష్మణ్, శైలేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలగాణ-మనూర్



మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన పోతుల సంగారెడ్డి తల్లి అనారోగ్యం ఇటీవలే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకుని మృతురాలి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్, యువ నేత సాగర్ షెట్కర్‌లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మహా లింగ్ పటేల్, సంగు పటేల్,సంతోష్ పటేల్, పెద్దశంకరంపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు జైపాల్‌గౌడ్, కాలెద్, సాయిచరణ్ ఇతరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 67 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల 73 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆపత్కాలంలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 28 లక్షల 73 వేల రూపాయల చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో అత్యధిక శాతం పేద మధ్యతరగతి ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. వైద్య చికిత్సల సమయంలో ఎల్ఓసి ద్వారా ముందుగానే ఆదుకోవడంతోపాటు చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, నాయికోటి రాజేష్, షేక్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-జహీరాబాద్

తమ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన 11 మంది లబ్ధిదా రులకు రూ.4,05,000 విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. రంజోల్‌కు చెందిన గౌసియ బేగానికి రూ.27,000, దినకర్ బాబుకు రూ.22,000, ఆర్యనగర్ బి.కృష్ణకు రూ.32,000, శాంతినగర్‌కు చెందిన డి.విఠల్‌కు రూ.60000, అంజమ్మకు రూ.60,000, యాదవ్‌గడి సుభాష్‌కు రూ.60,000, అర్బాద్ గడి సయ్యద్‌కు రూ.24,000, సాయి శేకర్ టి శేకర్ నారాయణకు రూ.40000, లలితకు రూ.22,000, చిన్న హైదరాబాద్‌కు చెందిన నాగమ్మకు రూ.42,000, మాణిక్ ప్రభు స్ట్రీట్ జయమ్మకు రూ.16,000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ చందు, కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు యాదవ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జైరాజ్, రంగ అరుణ్ కుమార్, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, కీ సత్యం ముదిరాజ్, లక్ష్మీకాంత్, సంజు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే రాహుల్ గాంధీపై అనర్హత వేటు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని.. సోనియమ్మ రాజ్యానికి ఇదే తొలి అడుగని సీనియర్ కాంగ్రెస్ నేత, బొల్లారం మున్సిపల్ వైఎస్ చైర్మెన్ లయన్ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మక భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీకి వచ్చిన అశేష జనాదరణను చూసి ఓర్వలేక 2024 ఎన్నికల్లో ఎక్కడ తమ పార్టీకి డిపాజిట్లు గల్లంతవుతాయో అనే భయంతో బీజేపీ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదన్నారు. రాహుల్ గాంధీ గొంతు ప్రజల పక్షాన పార్లమెంట్ లో వినపడకూడదనే నియంత వైఖరితో ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆరోపించారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో మోడీ-అమిత్ షాలు ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్నారని.. దేశ సంపదను తమ కార్పొరేట్ బంధువులకు దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు. కాగా పార్లమెంట్ నుండి తమ నాయకుడిని పంపగలరని కానీ పేద ప్రజలు తమ గుండెల్లో ఆయనపైన నింపుకున్న కొండంత ప్రేమను, నమ్మకాన్ని చంపలేరని.. రాబోయే రోజుల్లో మోడీ-షా నియంత పాలనకు కాష్టం పెట్టి, సోనియమ్మ రాజ్యాన్ని తెచ్చే ందుకు సబ్బండ వర్గాలు సంసిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

రూ.20 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కింద మంజూరైన రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించబోయే సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదేశాలతో జెడ్పీటీసీ నర్సింహారెడ్డి శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మెన్ రామ్ సింగ్, జెడ్పీటీసీలు మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేక రోడ్లన్నీ బురద మయంగా మారుతున్నయన్నారు. మెరుగైన రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మమ్మద్ అలీ, సర్పంచ్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, ఉప సర్పంచ్ మర్డొడ్డి ఈశ్వర్, వార్డ్ మెంబర్స్ సాయిలు, పేతురు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్య శిక్షణా తరగతులు

నవతెలంగాణ-జహీరాబాద్



విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకే నైపుణ్య శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్టు స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ అన్నారు. శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో వారం రోజులుగా విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణతో పోటీ పరీక్ష లలో సులువుగా విజయం సాధించవచ్చని టాస్క్ ట్రైనర్ శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా ఈ తరగతుల్లో పర్సనాలిటీ డెవలప్మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్,టైం మేనేజ్మెంట్ పబ్లిక్ స్పీకింగ్ పై ట్రైనింగ్ ఇచ్చారన్నారు. ప్రస్తుత పోటీ సమాజ ంలో విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, పబ్లిక్ స్పీకింగ్ ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు టాస్క్ కోఆర్డినేటర్ నర్సింలు గారు మరియు అధ్యాపక బృందం రామచంద్రం, నందు గౌడ్, రమేష్ ,దత్తు, నికిత,శ్వేత ఇరిషత్ ఫాతిమా పాల్గొన్నారు.

బీరంగూడలో కట్ట మైసమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి నూతన మందిర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మూడ్రోజులపాటు జరుగునున్నట్టు బీరంగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజులు అన్నారు. మొదటి రోజైన శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీల కతీతంగా, కులమతాలకు అతీతంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొంటున్నారన్నారు. ఈ మందిర నిర్మాణానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి బీరంగూడ ముదిరాజ్ సంఘం తరపున పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజు అన్నారు.

పోషకాహార పదార్థాలపై అవగాహన

నవతెలంగాణ-మునిపల్లి



పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాల ఆవశ్యకతపై నాలుగైదు రోజులుగా ఆయా అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో కార్యక్రమం నిర్వహిస్తూ పోషకాహార ప్రాధాన్యతను చిరుధాన్యాల ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. ఇండ్లకు వెళ్లి వంట గదిలో వారు వాడుతున్న పోషకార పదార్థాలను పరిశీలించి అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో పోషకాహార పదార్థా లపై, చిరుధాన్యాల ఆవశ్యకతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా చేతి శుభ్రత పై అవగాహన కలిగిస్తున్నారు.

నవతెలంగాణ 3
మెదక్
ఆదివారం 26 మార్చి 2023



బాలింతలకు పోషక విలువలపై అవగాహన



నవతెలంగాణ- పాపన్నపేట

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం పాపన్నపేటలో అంగన్వాడి కేంద్రాల వద్ద కిషోర బాలికలు, యువజన సంఘాల సభ్యులకు చిరు ధాన్యాలు, పోషక ఆహారం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిత్యం వాటిని తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలతో శరీరానికి చాలా పోషకాలు అందుతాయని చెప్పారు. గుడ్లు, పాలు, తదితర పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరని అందరు దానిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, శ్రీదేవీ, శివరాణి, తదితరులున్నారు.

అంగన్వాడీల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-రామాయంపేట

అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి దేవలక్ష్మి, ఎం పద్మ, సిహెచ్ శోభారాణి, కే భాగ్యలక్ష్మి, జి రాణి, ఎస్ పద్మ, ఓ పద్మ బి పద్మ బి శ్యామల, బి సుజాత, ఈ రాధ, పి మార్త, తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు స్వాగతం పలికిన వివిధ పార్టీల నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న జన చైతన్య యాత్ర శనివారం నర్సాపూర్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్, బీఎస్పీల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీపీ పి వెంకట నర్సింగ్ రావు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న జనచైతన్య యాత్రకు టీఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. మునుగోడులో వామపక్షాల మద్దతుతోనే టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపొందారన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ(ఎం) పార్టీ అని కొనియాడారు. స్వాగతం పలికిన వారిలో పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్, బీఎస్పీ నాయకులు శాంత కుమార్, రమేష్ , సీపీఐ(ఎం) నాయకులు మహేం,దర్ రెడ్డి, కడారి నాగరాజు, సురేష్ తదితరులు ఉన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-రామాయంపేట

గ్రామీణ ప్రాంతాలకు రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దామర చెరువు మీదుగా ఉన్న పంచాయతీ రాజ్ రోడ్డుకు రూ.90 లక్షలు మంజూరవగా, శనివారం ఆమె పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రవాణావ్యవస్థ మెరుగుపరిచేందుకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని ఆమె తెలిపారు. తండాలకు రోడ్ల అభివృద్ధి కోసం రూ.98 కోట్ల ప్రతిపాదనలు పంపగా, రూ. 58 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పూర్తిస్థాయి నిధులు మంజూరు చేసి తండాలకు రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. అందులో భాగంగా దామర చెరువు గ్రామానికి రూ.90 లక్షలు మంజూరయ్యాయని, గిరిజన తండాకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల శివప్రసాదరావు, ఎంపీటీసీ పాకాల శ్రీలత చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

శ్రీరామనవమి సందర్భంగా కౌడిపల్లిలోని అభయ సీతారామ కళ్యాణ మహోత్సవ భవన పత్రికను శనివారం విడుదల చేశారు. సీతారామ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నాలుగు రోజుల పాటు రామాలయంలో కల్యాణ ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవ కరపత్రాలను స్వామి వారి సన్నిధిలో పూజలు చేసి ఆవిష్కరించారు. ప్రతి ఏటా వైభవంగా సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులు పాల్గొని మహిళలు పుష్పార్చన కుంకుమార్చనలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న చిన్నం రెడ్డి, గౌరై వెంకట్ రెడ్డి, ముదిరాజ్ అధ్యక్షుడు మల్లేశం, సాలే నర్సింలు ఇట్టబోయిన కిషన్ భక్తులు ఉన్నారు.

పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలి

ఆరోగ్య మహిళగా తీర్చిదిద్దుదాం



నవతెలంగాణ-టేక్మాల్

ఆరోగ్య తెలంగాణగా అందరి మహిళలను, తయారు చేయడం కోసం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సల్మాన్ కుంట తండాలో నిర్వహించారు. ఈ సమావేశానికి సమగ్ర శిశు అబి, వృద్ధి అధికారి (ఐసీడీఎస్) సూపర్వైజర్ భారతి హాజరై మాట్లాడారు. చాలామంది మహిళలు పురుడు పోసుకునే టైం లో రక్తహీనతతో, బాధపడుతూ మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టిన శిశువులు కూడా రక్తహీనతతో పుట్టి ఎదగడం లేదన్నారు. వాటన్నింటిని అధిగమించాలంటే మంచి భోజనంతో పాటు గుడ్లు, పాలు పండ్లు రాగులు పప్పు బెల్లం ఆకుకూరలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, ప్రత్యేకమైన పౌష్టికారాన్ని అందిస్తున్నారన్నారు. దగ్గర్లో ఉన్న అంగన్వాడి సెంటర్లలో పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, గిరిజన నాయకులు రమేష్ సోహన్, ఏఎన్ఎం భూదేవి, అంగన్వాడి టీచర్ సంగీత, మారని రాజారాణి, గర్భిణీ స్త్రీలు సరిత, బాలింతలు, కిషోర్ బాలికలు ఉన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-చేగుంట

పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ మూడో తేదీన ప్రారంభమవు తాయని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పేర్కొన్నారు. చేగుంట మండలంలోని చేగుంట, దీప్తి విద్యాలయం, మక్కరాజ్ పేట,చందాయిపేట, పరీక్షా కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాలలో ట్యూబ్ లైట్స్, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. అలాగే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందు వచ్చేలా చూడాలని, హాల్ టికెట్ తీసుకోని విద్యార్థులు ఎవరైనా ఉంటే ఆన్లైన్ ద్వారా కూడా తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర ప్రసాద్, సుదర్శన మూర్తి, వై. మాధవి, చల్లా లక్ష్మణ్, వెంకటేష్, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రమేష్ తదితరులు, పాల్గొన్నారు.

తుక్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో ఇప్పటికే పనులు పూర్తిగా కాగా వాటికి కూలీలు ఎప్పటికప్పుడు నీటితో క్యూరింగ్ చేస్తున్నారన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు నిర్వహిస్తున్నామని, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సహకారంతో తమ గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందని సర్పంచ్ శివప్ప గారి మాధవి శ్రీశైలం, కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్‌లకు దోచిపెడుతున్న మోడీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ
- జన చైతన్య యాత్రకు స్వాగతం
- పట్టణంలో బైక్ ర్యాలీ













నవతెలంగాణ మెదక్ రూరల్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రచార బస్సు జాత నిర్వాహక బృందం నాయకులు జాన్‌వెస్లీ అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య బస్సు యాత్ర మెదక్ పట్టణానికి చేరుకుంది. సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అధ్యక్షతన మెదక్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, బృంద నాయకులు జాన్‌వెస్లీ, చుక్క రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతోందన్నారు. 23 కోట్ల మందిని పేదలుగా మార్చారని మండిపడ్డారు. దేశం అంటే అంబానీ, ఆదానీల సొత్తుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా ఉపయోగించే నిత్యావసర సరుకుల ధరలు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ తో సహా అన్ని రకాల రేట్లను మూడు రెట్లు అధికంగా పెంచారని మండిపడ్డారు. లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన మాటలు గాలికి వదిలేశారన్నారు. ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని ఏటా 200 పని దినాలు కల్పించాలని, కూలీ రోజూ 600 ఉండాలని ప్రజలు కోరుతుండగా అందుకు విరుద్ధంగా ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం ఎత్తేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనపై విమ ర్శలు చేసిన మీడియాపై దాడులకు దిగబడు తోంద న్నారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పాలనలో పేదోడు పేదొడుగానే ఉంటున్నారని తెలిపారు. సాగర్, రమ మాట్లాడుతూ బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తే అక్రమ కేసులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జె.మల్లిఖార్జున్, రమణ, ఆర్.వెంకట్రామ్‌లు, ధర్మ శోభనాయక్, విజయ్, రవి, క్యాదర్శి వర్గ సభ్యులు కే.నర్సమ్మ, కే.మల్లేశం, మహేందర్ రెడ్డి, బాస్వరాజ్, కమిటీ సభ్యులు నాగరాజు, మల్లేశం, బాగయ్య, నాగేందర్, సంతోష్ గీత, నాయకులు సర్దార్, పాల్గొన్నారు.





నవతెలంగాణ-రామాయంపేట

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సబ్సిడీలు రుణమాఫీల పేరుతో దేశ సంపాదనను, కార్మికులు, రైతులు, రైతు కూలీల కష్టాన్ని కార్పోరేట్లకు దోచిపెడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ఆరోపించారు. సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర శనివారం మెదక్ జిల్లాకు చేరుకుంది. జిల్లా శివారు ప్రాంతమైన రామాయంపేట వద్ద సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం, అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు బాలమణితో పాటు వందలాదిమంది సీపీఐ(ఎం) కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సుమారు 100 బైక్‌లతో పెద్ద ఎత్తున రామాయంపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంక్షేమం, సబ్సిడీలను తగ్గించి గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర ధరలను విపరీతంగా పెంచుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ, ఇప్పటికే 27 లక్షల ఉద్యోగాలను తీసివేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, ఎస్ రమ, మెదక్ జిల్లా కమిటీ సభ్యులు ధర్మానాయక్, విజయ్, సోమన్న రవి, తదితరులు పాల్గొన్నారు.

రసబసగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

- తీర్మానం చేసినా పనులు జరగడం లేదు
- వార్డుల అభివృద్ధికి సాధారణ నిధులు కేటాయించాలి
- వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మురళీధర్ యాదవ్ అధ్యక్షతన శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. పట్టణంలో కోతుల బెడదతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కోతుల బెడద లేకుండా చూడాలని కొందరు సభ్యులు సమావేశంలో పట్టు పట్టడంతో, కోతుల బెడద లేకుండా చూడాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి అంబర్ సింగ్ కు మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ సూచించారు. కౌన్సిలర్లు ఎరుకల యాదగిరి తంబళ్ల రామచందర్లులు మాట్లాడుతూ, మున్సిపల్‌కు వచ్చే జనరల్ ఫండ్‌ను వార్డుల అభివృద్ధికి కేటాయించాలని అడగడంతో, మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ కలుగజేసుకొని జనరల్ ఫండ్‌తో వార్డుల్లో స్ట్రీట్ లైట్లు ఇతర పనులకు ఖర్చు పెడుతున్నామన్నారు. కౌన్సిలర్లు సంగసాని సురేష్ గోడ రాజేందర్లు మాట్లాడుతూ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రతిసారి పనులు చేపట్టేందుకు తీర్మానాలు చేస్తున్నారే తప్ప పనులు మాత్రం జరగడం లేదన్నారు. రానున్న వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. దీంతో మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్‌లో నిర్మిస్తున్న మున్సిపల్ భవనం ఇంటిగ్రేటెడ్ మార్కెట్, గ్రంథాలయ భవనంతోపాటు వార్డుల్లో జరుగుతున్న సీసీ రోడ్లు మురికి కాలువలు వంటి పనులు జరుగుతున్నాయని సభ్యులకు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు సంఘసాని సురేష్ , గోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్, లతా రమేష్ యాదవ్, రామ్ చందర్ ఉన్నారు.

మానేపల్లిలో పోషణ్ పక్వాడ





నవతెలంగాణ-వెల్దుర్తి

పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలో మానేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ వెంకట్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడీ టీచర్ మంజుల నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు రోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల్లో అత్యధికంగా పోషకాలు ఉంటాయన్నారు. రాగులు, జొన్నలు సోయా బెబ్బర్లు పెసర్లు వంటి వాటిని రోజు ఆహారంలో తప్పనిసరిగా తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారన్నారు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు, బెల్లం, పండ్లు ఎక్కువ తీసుకోవాలని సూచించారు. ఎదుగుతున్న సమయంలో విద్యతోపాటు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని సర్పంచ్ వెంకటలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అంగన్వాడి టీచర్లు సురేఖ మహేశ్వరి పాల్గొన్నారు.

పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-రామాయంపేట

ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసినప్పటికీ, సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామాయంపేట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, రైతులకు పంటలు పండించేందుకు కాళేశ్వరం నీరు, ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి శాంతకుమారి, ఏడీ వసంత సుగుణ, ఏవో రాజనారాయణ, పిఏసిఎస్ సీఈవో పుట్టి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌గా జయభారత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-వెల్దుర్తి : వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఎం.ఆర్.ఐగా శనివారం జయభారత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో పాపన్నపేట మండలంలో ఎంఆర్ఐగా విధులు నిర్వహించి బదిలీపై వెల్దుర్తి కి వచ్చారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తానని అందరి సహాయ సహకారాలు ఉండాలని జయభారత్ రెడ్డి కోరారు.

పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి

అధికారులు, ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
నెలాఖరులోగా సర్పంచ్ లకు బిల్లులు



నవతెలంగాణ-చిలిపిచేడ్ : పల్లె ప్రగతితోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. శనివారం చిలిపిచెడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ పురస్కార్ వికాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొన్నారు. 9 విభాగాల్లో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలు పంచాయతీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకోవాలని కోరారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెలో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుందని సర్పంచులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశిప్రభ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు, అధికారులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు పావుల వడ్డీ ప్రొసీడింగ్స్ అందజేత



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాల ప్రొసిడింగ్ పత్రాలను స్థానిక సర్పంచ్ కన్నారపు రమేష్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన 11 మహిళా సంఘాలకు గాను రూ.1.40 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఐకెపి సీసీ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి నగేష్, వార్డు సభ్యులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు శనివారం భక్తి శ్రద్ధలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఇందులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తు శిగాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అలాగే డప్పుచప్పుళ్ల మధ్య యువకుల కేరింతలు అంబరాన్నంటాయి. అనంతరం ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదవి శ్రీశైలం, ఆత్మకమిటీ డైరెక్టర్ అంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ప్రారంభించారని మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తు , ఆన్‌లైన్‌లో పంట నమోదు చేయించినవారు సంబంధిత ఏఈవోల దగ్గర టోకెన్ తీసుకోని కొనుగోలు కేంద్రానికి తీసుకొనివచ్చి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు.



ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం

- వైస్ ఎంపీపీ యాదయ్య

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వైస్ ఎంపీపీ యాదయ్య అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతో వంటలు చేసి అందులో ఉండే పోషకాలు గర్భిణీ, బాలింతలకు, తల్లులకు మంచి ఆహారం అందుతుందన్నారు వీటితోపాటు ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, పాలు బెల్లం నువ్వులు రాగులు సజ్జలు కొర్రలు సాములు అరికలు జొన్నలు మన ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ నవీన, సౌజన్య, ఏఎన్ఎం కలవతి, ఆశా వర్కర్లు లక్ష్మీ, కవిత, వివో లీడర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్య-3 విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-సిద్దిపేట



ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్‌టిఎస్ఓ) ఎగ్జామ్‌లో శ్రీ చైతన్య -3 విద్యార్థుల విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి అకాడమీకి డీన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ పరీక్షలో 423 మంది విద్యార్థులు ఎంపికై విజయ దుందుభి మోగించారని, ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జనవరిలో నిర్వహించిన రెండవ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఎగ్జామ్ లో ఎంపికైన విద్యార్థులలో గ్రాండ్ ప్రైజ్ ట్యాబ్‌తో పాటు అనేక బహుమతులు, బంగారు పథకాలు గెలుచుకున్నారని తెలిపారు. 129 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించగా, 265 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య, శ్రీధర్, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ ఐ రాజు , కోఆర్డినేటర్ లక్ష్మీ నాయుడు లు అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ ఇంచార్జ్ హనుమాన్, ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సరిత, ఏఓ రాము, పీఈ టీలు, పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన

నవతెలంగాణ-మిరుదొడ్డి



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేయనున్నారని జడ్పీటిసి లక్ష్మీ లింగం తెలిపారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీశ్‌రావు చొరవతో మండలం అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, కుల సంఘాల నిర్మాణాలు ఎన్నో జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరపడే ప్రతి సంక్షేమ పథకం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందే విధంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్



నవతెలంగాణ-తొగుట

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నా యని తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ ఆరో పించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే హాజరై పార్టీ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. రేపాక తిరుపతి శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడే రోజు త్వరలోనే వస్తుందన్నారు. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్, అన్న బోయిన చంద్రశేఖర్, షేర్‌పల్లి స్వామి, సోమ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గోలో భద్రాది తలంబ్రాలు



నవతెలంగాణ-రాయపోల్

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి సమర్పించే ముత్యాల తలంబ్రాలను ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా అందజేయపడతాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఆర్టీసీ కార్గో కో ఆర్డినేటర్ జయేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో భద్రాద్రి తలంబ్రాల గోడపత్రిక, కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవంలో సమర్పించే ముత్యాల తలంబ్రాలను రూ.116 ఆర్టీసీ కార్గో సేవల ద్వారా ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. స్వయంగా భద్రాచలం వెళ్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనలేని వారు ఆర్టీసీ కార్గో సేవల ద్వారా తలంబ్రాలను తెప్పించుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, గ్రామస్తులు రాజిరెడ్డి, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, ముత్యంరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండలంలోని ఇండుప్రియల్ సెక్టార్ గొడుగుపల్లి గ్రామంలో శనివారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక ప్రాజెక్టు అధికారి చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 20వ తేది నుంచి ఏప్రిల్ 3వ తేది వరకు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ గ్రామ స్థాయిలో పోషణ పక్షం ప్రోగ్రాములు నిర్వహిస్తున్నారు. పోషకాహార విలువలతో కూడిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అంగన్వాడి సెంటర్ గ్రామస్థాయిలలో అవగాహన కల్పిస్తూ ,చిరుధాన్యాల ప్రాముఖ్యత, సమతుల్యం ఆరోగ్యంగా ఉండడానికి చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆధునిక ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు మంచి ఆహారానికి దూరమవుతున్నారన్నారు. ప్రస్తుత జీవితంలో చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ కు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం చివరలో సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్ , జెడ్పిటీసీ రణం జ్యోతి, సర్పంచ్ శివకుమార్, ఎంపీటీసీ లక్ష్మి నర్సమ్మ పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సూపర్ వైసర్స్ గిరిజ, అనురాధ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ రాయపోల్



చిరుధాన్యాలు ఉపయోగించడం వలన కలిగే లాభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని బేగంపేట సర్పంచ్ మద్ద ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. శనివారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామారం అంగన్‌వాడి కేంద్రాలలో చిరుధాన్యాల వాడకం ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ పక్వాడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. చిరుధాన్యాల వాడకం పెంచాలని దేశాన్ని అనీమియా ముక్త భారత్‌గా నిర్మించాలన్నారు. చిరుధాన్యాలలో పీచు పదార్థంలు, ఐరన్, మెగ్నీషియం, క్యాల్షియం వంటి సూక్ష్మ పోషకాలు ఉంటాయన్నారు. . వీటిని ప్రతిరోజు తీసుకోవడం వలన ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ మనకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. చిరుధాన్యాలు వాడకం పెంచుతూ రక్తహీనతను నివారించాలన్నారు. చిరుధాన్యాలు వలన కలిగే ఆరోగ్యకరమైన లాభాల గురించి, చిరుధాన్యాలు వాడకపోతే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి, చిరుధాన్యాలు అధిక మొత్తంలో వాడేటట్లు ప్రోత్సాహం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నజియా తబస్సుమ్, ఉపాధ్యాయులు వసంత, రామారం అంగన్వాడి టీచర్లు పున్నమ్మ, సరస్వతి, ఎల్కల్ అంగన్వాడి టీచర్లు పెంటమ్మ విజయలక్ష్మి లక్ష్మీనరసమ్మ బేగంపేట అంగన్వాడి టీచర్ లావణ్య, ఆయా రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై పన్నుల భారం
సంపన్నులకు రాయితీల వరం

- ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోపాలస్వామి







నవతెలంగాణ-దుబ్బాక

కేంద్రంలో అధికారం చేపట్టిన 8 ఏళ్ల నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యావసర సరుకులు, పెట్రోలు, గ్యాస్, డీజిల్ ధరల్ని విపరీతంగా పెంచుతూ సామాన్యులపై మోయలేని భారాన్ని వేస్తుందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గోపాలస్వామి అన్నారు. ప్రజలపై పన్నుల భారం వేస్తూ సంపన్నులకు రాయితీల వరాలు కురిపిస్తున్నాడని మోడీపై విమర్శలు గుప్పించారు. మజ్దూర్, కిసాన్, సంఘర్షణ ర్యాలీ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, వ్యాకాస, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తిరుగుతున్న జీపు జాత (ప్రచార యాత్ర) వాహనం శనివారం దుబ్బాక పట్టణ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కే.గోపాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.భారత రాజ్యాంగ మనుగడకే ప్రశ్నార్థకంగా బిజెపి నియంతృత్వ పాలనను కొనసాగిస్తుందని ద్వారా ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నిటిని రద్దుచేసి యాజమాన్యాలకు,కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం కొత్తగా లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు.దీంతో 8 గంటల పని విధానం పోయి 12 గంటల విధానం అమలవుతుందన్నారు.ప్రస్తుత రోజుల్లో రూ.26వేల కనీస వేతనాన్ని కార్మికులకు చెల్లించాలన్నారు. కార్మికులకున్న అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం గాలికొదిలేసిందని తద్వారా వారి బ్రతుకులు గాలిలో దీపంలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నోటికాడి ముద్దను లాక్కునేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు.వ్యవసాయం చేస్తున్న రైతుల్ని అట్టి వ్యవసాయానికి దూరం చేసేలా వారిని రైతు కూలీలుగా మార్చేందుకు మోడీ సర్కారు రైతు వ్యతిరేక నల్ల చట్టాల్ని తెచ్చిందన్నారు.దీన్ని వ్యతిరేకిస్తూ గతేడాది పాటు ఢిల్లీ రహదారుల్ని దిగ్బంధం చేసి రైతులు నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు.వారి పోరాట ఫలితంగానే మోడీ సర్కారు ఆ చట్టాలను రద్దు చేశాడని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేసి వారి దగ్గరే రైతుల్ని కూలీలుగా మార్చేందుకు మోడీ యత్నిస్తున్నాడని ఆరోపించారు.ఎరువులపై సబ్సిడీ తీసేసి గతంలో ఎన్నడూ లేనివిధంగా పురుగుల మందులు,ఎరువుల ధరలను విపరీతంగా పెంచాడని,కులం పేరుతో ఎరువుల సబ్సిడీ ఇవ్వడం వంటి వినాశకర విధానాల్ని ప్రధాని మోదీ అవలంబిస్తున్నాడని తీవ్రంగా మండిపడ్డారు.ఉపాధి హామీ పథకానికి ప్రతి ఏటా నిధులను తగ్గిస్తూ ఉపాధి కూలీలకు కనీసం కూలి డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు .ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నాడని విమర్శించారు. ప్రజలు కడుతున్న పన్నుల రూపంలో వచ్చే సంపదను ప్రధాని మోడీ పెట్టుబడిదారులు,కార్పొరేట్ సంస్థలకు రాయితీల రూపంలో అప్పనంగా కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. కార్మిక, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ సర్కారుకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాటం చేయాలన్నారు. కార్మిక,కష్టజీవుల డిమాండ్ల సాధనకై ఏప్రిల్ 5 న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్ కార్మికులు, కవిత, ఎల్లవ్వ, శ్యామల, రాములు, స్వామి, మల్లేశం, బాలరాజు, దేవయ్య, హనుమంతు, వెంకటి, పర్శరాములు, శంకర్, శ్రవణ్, పలు గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను, రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో జాతర నిర్వహించి చలో ఢిల్లీ మజ్దూర్, కిసాన్ సంఘర్షణ ర్యాలీ, సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని రైతులు కార్మికులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలతో పాటు పింఛన్ రూ.10 వేలు అందించాలన్నారు. అగ్నిపత్ స్కీమును రద్దు చేయాలన్నారు. ధరల పెరుగుదలను అరికట్టి ఆహార వస్తు మరియు నిత్యవసరకులపై జిఎస్టి ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరింపజేసి 14 ముఖ్యమైన వస్తువులను చేర్చి ప్రజలకు అందించాలని అన్నారు. నిరుపేద కుటుంబాల కు చెందిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగవ లేబర్ కోడ్ను మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దుచేసి ఉద్యోగ భద్రత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దెల అంజయ్య పర్శరాములు,నాగరాజు తో పాటు గ్రామపంచాయతీ కార్మికులు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎనిమిది ఏళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో చేపట్టిన జీపు జాత శనివారం కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు, చేర్యాల మాజీ జడ్పీటిసి దాసరి కళావతి మాట్లాడుతూ కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ 4 లేబర్ కోడ్స్ రద్దు,విద్యుత్ సవరణ బిల్లు 2022, ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు పని దినాలు 200 రోజులకు పెంచి కనీస వేతనం రూ.600లకు నిర్ణయించాలన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించాలన్నారు. రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలుకు గ్యారెంటీ చేయాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలన్నారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థ అనుకూల విధానాల వల్ల కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని మండిపడ్డారు. ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులు, కర్షకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూడోజు కనకాచారి, సిఐటియు నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య, మామిడాల కనకయ్య, జాలిగామ ప్రభాకర్, కొమ్ము నర్సింలు, పల్లె శ్రీనివాస్, బర్మ కొమురయ్య, పిల్లి లచ్చవ్వ, తలపాక లక్ష్మి, తలారి ఐలయ్య, మల్లేశం, మల్లవ్వ, లక్ష్మి, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

నియంతగా మారిన ప్రధాని మోడీ













- నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట

అధికారం ఉందనే అహంకారంతో నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, కేంద్రానిది దురహంకారమైన చర్య అని కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, అత్తు ఇమామ్ మండిపడ్డారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మోడీ ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంలో పరస్పర వ్యాఖ్యలు సహజమేనన్నారు. మోదిని దొంగ అని వ్యాఖ్యానించినందుకు రాహుల్ గాంధీని ఎంపీ పదవి నుంచి సస్పెన్షన్ చేయడం దారుణమన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రలో ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ఓర్వలేక మోడీ ప్రభుత్వం ఇలా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశం మొత్తంగా రాహుల్ గాంధీపై మోడీ ప్రభుత్వం చేస్తున్న తీరును ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజలతో పాటు విపక్షాల నాయకులు కూడా మద్దతు తెలుపుతున్నారని, ఇది శుభ పరిణామమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలిముద్దీన్, మార్క సతీష్ గౌడ్, మహేందర్, ఖయాజుద్దీన్, రాకేష్ యాదవ్, బింగి యాదిగిరి, అనిల్, మున్నా, సీతా బాలు, రఘుపతి మహారాజ్, అర్జున్, జితేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి : అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేసినందుకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ లోకసభలో అవినీతి అక్రమాలపై ప్రధానంగా ఆదాని వ్యవహారంలో 2014 సంవత్సరంలో ప్రపంచ సంపన్నుల జాబితాలో 602వ స్థానంలో ఉన్న ఆదాని ఇటీవల ప్రపంచ సంపన్నుల జాబితాలోకి 2 వ స్థానంలోకి ఎలా వచ్చాడు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అండదండలు ఉన్నాయని జాయింట్ పార్లమెంట్ కమిటీని వేయాలని రాహుల్ గాంధీ తో పాటు 16 పార్టీలు కోరినప్పటికీ జాయింట్ పార్లమెంట్ కమిటీని వేయకుండా పార్లమెంటులో ప్రశ్నించే రాహుల్ గాంధీ నీ పార్లమెంట్ సభ్యత్వం నుండి తొలగించడం అనేది సరికాదు అన్నారు. ఈ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ కి భయపెట్టాలని చూస్తుందని దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు భయపడే పరిస్థితిలో లేరనిఅన్నారు. ప్రజా క్షేత్రంలో బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టి రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారానికి తీసుకురావడానికి ఇంకా గట్టిగా పని చేస్తామని తెలియజేశారు. ఇటీవల కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ జరిపిన పాదయాత్ర విజయవంతమై ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న సందర్భంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గుండెల్లో వణుకు పుట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ రవీందర్ రెడ్డి, బొమ్మర శ్రీధర్, జలంధర్ రెడ్డి, యాదవ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లేశం, భాస మధు,అన్నబోయిన చంద్రశేఖర్, మమ్ము గౌడ్, వెల్దుల యాదగిరి మదిరాజ్, భూమయ్య, షేర్ పల్లి స్వామి, పల్లె అనిల్, చందు, సుమలత, సతీశ్, రంజిత్, మహేష్, శ్రీను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గజ్వేల్: నియంత, హిట్లర్ ప్రవర్తిస్తున్న ప్రధానం మోడీ కి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంక్షయ రెడ్డి మండిపడ్డారు. పార్లమెంట్ సభ్యులు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యత్వ అక్రమ సస్పెన్షన్ ను నిరసిస్తూ, […] అధ్యక్షులు రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ శాసనసభ్యులు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పిలుపుమేరకు అధ్యక్షతన గజ్వేల్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నరేంద్రమోడీ దిష్టి బొమ్మ ని దగ్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ అనుసరిస్తున్న తీరు కార్పోరేట్ సంస్థలైన అదాణీ అంభాణి లను కొమ్ము కాస్తు,వీదేశాలనుండి సంపన్నుల నల్లధనం తీసుకవస్త అని బూటకపు ఎన్నికల హామీలు ,నోట్లరద్దు,వంటగ్యాస్ పెరుగుదల ,విదేశాల్లో ఉంటున్న విజయ్ మాల్యా నీరవ్ మోడీ తదితర అంశాలను లోక్ సభలో ప్రస్తావిస్తున్నారని లోకసభ సభ్యుడు కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం సిగ్గుచేటు అన్నారు. సామన్యప్రజానీకానికి న్యాయం జరిగేలా చూడాలని ప్రశ్నిస్తున్నందుకు - ప్రజాగొంతుక అయిన వయనాడ్ లోక్ సభ సభ్యుడు రాహుల్ గాంధీ ని లోక్ సభ సభ్యత్వం పై అనర్హత వేయడం పై కాంగ్రెస్ పార్టీ నుండి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో , బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు,మండల అధ్యక్షుడు భయ్యారం మల్లారెడ్డి, జిల్లామైనార్టీ ఉపాధ్యక్షుడు జాకిర్,మైనార్టీ కార్యదర్శి వహీద్ భాయ్ ,పట్టణకార్యదర్శి నక్కరాములు ,పట్టణ ఉపాధ్యక్షుడు,బాగొమొల్ల మల్లేశం అంజియాదవ్,అయిల మహేందర్ , కోశాధికారి నాయిని తిరుపతి యూత్ కాంగ్రెస్ నేత నాగరాజు, లక్ష్మీ కాంత్ రెడ్డి, కాళ్ళ సాయి,సంగుపల్లి క్రుపాకర్, అక్కారం యాదగిరి, కొడకండ్ల అంజియాదవ్, శ్రీ గిరిపల్లి కర్ణాకర్ ,గిరిపల్లి లింగం, ధర్మారెడ్డి పల్లె నర్సాగౌడ్,సత్తయ్య,ఆశోక్ పిడిచెడ్ రంగారెడ్డి, బాల్ రెడ్డి, దిలాల్ పూర్ రాజశేఖర్ రెడ్డి ,సింగాటం రాజ శేఖర్ రెడ్డి,ముబ్రాజ్ జహంగీర్ ,%ంష% సెల్ టౌన్ ప్రెసిడెంట్ శివులు ,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి లక్ష్మణ్,పట్టణ రైతు అధ్యక్షుడు మల్లారెడ్డి, రైతు ఉపాధ్యక్షుడు కొత్తపేట రాంరెడ్డి,మైనార్టీ ఉపాధ్యక్షుడు భాబ,క్యాసారం చంద్రం ,సంగుపల్లి మహంకాళీ చంద్రం, క్రుపాకర్, గిరిపల్లి లింగం బెజ్ గామశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ దుబ్బాక కాంగ్రెస్ నాయకులు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిహెచ్.సంజీవరెడ్డి మాట్లాడుతూ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.సన్నాల శ్రావణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాకలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందన్నారు.125 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో నెహ్రూ, ఇందిరా,రాజీవ్,సోనియాలతోపాటు ప్రస్తుతం రాహుల్ గాంధీ కీ ఓ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.రాహుల్ వ్యాఖ్యల్లో తప్పేముందన్నారు.బే షరతుగా ప్రధాని మోదీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ ఆదేశాల మేరకు తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు.కాంగ్రెస్ నాయకులు పాతూరి పాల్ రెడ్డి,పాతకోటి ఎల్లయ్య,బాబు,శ్రీనివాస్ రెడ్డి పలువురున్నారు.

నవతెలంగాణ-నంగునూరు : కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం నంగునూరులో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరు?తుందన్నారు. జైలు శిక్షకు, అనర్హత వేటుకు ?భయపడే వ్యక్తి రాహుల్ గాంధీ కాదని? ?తెలిపారు.దేశ ప్రజల కోసం ?పోరాడుతూ ప్రజాస్వామ్యం కోసం? ?ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దద్దమ్మలు ఇలాంటి చిల్లర పనులకు పూనుకున్నారని ఆరోపించారు. కేంద్రంలో అరాచకపాల నడుస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్,ఎంపీటీసీ ఎనగందుల, నితిన్ కుమార్,చెలికాని యాదగిరి యాదవ్, బాగు శ్రీకాంత్ యాదవ్,అచ్చిన సత్తయ్య,సాదుల పవన్ కుమార్, అనరాజు నాగరాజు,గంధమల్ల యాదగిరి, ముస్త్యాల యాదగిరి, గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్, గౌరబోయిన సంపత్ కుమార్,రాగుల కనకయ్య,తిప్పని రాజేశ్వర్, రాగుల కృష్ణ,జాప తిరుపతి,సుద్దాల రాజిరెడ్డి, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి: ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూపాల్ గౌడ్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులతో కలిసి దగ్ధం చేశారు. రాహుల్ గాంధీ ఎంపీ పదవిని భర్తరాఫ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి మరోసారి దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ గొంతు నొక్కే ప్రయత్నాన్ని బిజెపి ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. భూమాగౌడ్, భాస్కర్ గుట్టల్ సుదర్శన్, యాదగిరి పలువురు పాల్గొన్నారు.



వికలాంగులకు పోషక ఆహారాల పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళసంఘం, పెద్ద చెల్మడ గ్రామాల్లో జీవోదయ సేవా సంస్థ ఫౌండేషన్ వారు వికలాంగులకు పోషకాహార పదార్థాలు మరియు ఒక జత దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవోదయ సేవా సంస్థ ఫౌండేషన్ డైరెక్టర్ ఫాదర్ లూక్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫాదర్ లూబ్, కోఆర్డినేటర్ భాస్కర్, వికలాంగుల సంఘం గ్రామాధ్యక్షులు మంగళ కృష్ణ, కట్టెల నర్సిములు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జేసీబీపై రాళ్లుపడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కోహీర్

గుట్ట తవ్వే పనులు చేస్తుండగా.. పై నుంచి రాళ్ల జేసీబీపై పడడంతో డ్రైవర్ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. షేకాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ మాజిద్(18) మండలంలోని కవేలి, చింతల్‌ఘాట్ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జేసీబీతో గుట్ట తవ్వే పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో గుట్ట పై నుంచి రాళ్ల జేసిబిపై పడటంతో మాజిద్‌కు తీవ్ర గాయాల య్యాయి. అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.



అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 381లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. స్థానిక తహసీల్దార్ దశరథ్ ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగం శనివారం కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ దశరథ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పక్షి నెమలి మృత్యువాత

నవతెలంగాణ-బెజ్జంకి

జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడిన ఘటన శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై జరిగింది. రాజీవ్ రహదారిపై నెమలి మృతి చెందిందని గ్రామ రెవెన్యూ సేవకుడు రామస్వామి సమచారం మేరకు అటవీశాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. జాతీయ పక్షిని స్థానిక పశు వైద్యశాలకు తరలించారు. పశు వైద్యురాలు హరిత జాతీయ పక్షికి పోస్ట్ మార్టమ్ నిర్వహించారు. వాహనం ఢీకొట్టడం వల్ల నెమలి తలకు బలమైన గాయవ ్వడంతో మృత్యువాత పడినట్టు వైద్యురాలు హరిత ధ్రువీకరించారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది ఖననం చేశారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలో గల 15 మంది లబ్ధిదారులకు రూ.4లక్షల 58 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని బొల్లారం, కాజిపల్లి, మంగంపేట్, నల్తూర్, చెట్లపోతారం, మాదారం, సోలక్‌పల్లి, జిన్నారం గ్రామాలకు చెందిన పలువు లబ్ధిదా రులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, జిన్నారం వెంకటేశం గౌడ్, బొల్లారం మాజీ సర్పంచ్, ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, వరప్ర సాద్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు, జిన్నారం మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత


నవతెలంగాణ-పటాన్‌చెరు

అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించబోమని పటాన్‌చెరు తహసిల్దార్ పరమేశం హెచ్చరించారు. పటాంచెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు గుర్తించిన రెవిన్యూ అధికారులు.. నిర్మాణాలు చేపట్టి రెండు సంవత్సరాల క్రితం గృహప్రవేశాలు చేసిన ఇండ్లను శుక్ర, శని వారాల్లో కూల్చి వేశారు. సుమారు 6 కోట్లు విలువ గల భూములలో సుమారు 8 ఇండ్లను నేలమట్టం చేసినట్లు తహసిల్దార్ పరమేశం తెలిపారు. ఈ సందర్భంగా ఇండ్లు కొన్న వారు అధికారులతో కొంతసేపు వాగ్వాదానికి దిగారు. అయితే తమ విచారణలో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు నిర్ధారణ అయ్యిందని ఉన్నతాధికారుల సూచన మేరకు అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నామన్నారు. అయితే ఇండ్లు కట్టుకొని రెండేండ్లు గడిచిన తర్వాత కూల్చివేయటం సబబు కాదని.. సామాన్యుడిని బలి పశువును చేస్తున్నారని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం తహసిల్దార్ పరమేశం మాట్లాడుతూ.. గుడికి సంబంధించిన భూముల్లో అక్రమ



నిర్మాణాలు చేసినట్లు నిర్ధారణ అయిందన్నారు. తమ విధులకు అడ్డుపడితే చట్టప రంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామంలోని ప్రభుత్వ భూములను గుర్తించి కంచె ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొనే ముందు స్థలం, ఇండ్లకు సంబంధించన పూర్తి సమాచారం తెలుసుకున్న తర్వాతనే కొనాలని సూచించారు. ఎలాంటి ఆవంచ జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గణపురం ఆయకట్టకు సింగూరు నీరు విడుదల



నవతెలంగాణ-పుల్కల్

యాసంగిలో వరి పంటకు నీటి ఎద్దడి వచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో.. శనివారం రాత్రి 8 గంటలకు సింగూరు ప్రాజెక్టు వద్ద ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా సుమారు 3000 క్యూసెక్కుల నీటిని రైతుల అవసరాల కోసం విడుదల చేస్తున్నట్లు పుల్కల్ తాసిల్దార్ రాజయ్య తెలిపారు. కాబట్టి మత్స్యకారులు మంజీరా నది వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వరి పంట పొట్ట దశలో ఉన్నందున ఇటు ఎడమ కాలువ ద్వారా 40,000 ఎకరాలకు ఆందో నియోజకవర్గం లోని ఆయా మండలాల రైతులకు అనునిత్యం నీటిని వదులుతున్నామన్నారు. ఈ నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలన్నారు ఎక్కడైనా నీటి కొరత ఉన్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

రేణుకా ఎల్లమ్మగుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శనివారం గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ రూ. 10 వేల నూట పదహారు రూపాయలను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ సహకారంతో పాటు గ్రామస్థులు తమ వంతుగా ఆలయ నిర్మాణానికి ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాళ్ళపల్లి ఎల్లయ్య, బత్తిని వెంకన్న, బుర్ర వెంకటస్వామి, ముంజ సంపత్, కత్తి మహేందర్, ముంజ రమేష్, ముంజ సంపత్, గ్రామస్థులు గాజుల చిన్న మల్లయ్య, చేపూరి వెంకన్న,



బండారి రాజయ్య, బండారి లక్ష్మయ్య, పంగ మల్లేష్, చిట్యాల లింగయ్య, గద్దల రమేష్, సంపంగి దుర్గయ్య, పంగ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను శనివారం ఎన్నికల అధికారి జిజుం లాల్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా చిత్తూరు రవీందర్, ఉపాధ్యక్షులు రామకృష్ణ జనరల్ సెక్రటరీగా భాగం సంపత్, సెక్రటరీగా జెరిపోతుల రవీందర్, లైబ్రరీ సెక్రెటరీగా బానోతు శ్రీనివాసు నాయక్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీగా శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా శ్రీదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వెంకటయ్య, జూనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా కొండ ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పుష్ప నగేష్‌కు సన్మానం

నవతెలంగాణ-జోగిపేట

'షెపర్డ్స్ ఇండియా ఇంటర్నేషనల్' తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన బూరుగడ్డ పుష్ప నగేష్‌ను జోగిపేట కురుమ సంఘం అధ్యక్షుడు బీర్ల శంకర్ ఆధ్వర్యంలో శాలువా పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. శనివారం సాయంత్రం రామచంద్రపురంలోని ఆయన స్వగృహానికి వెళ్లి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఉపాధ్యక్షులు కడల విట్టల్, డైరెక్టర్ శివకృష్ణ, ప్రభు, చెన్నయ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రానికి చెందిన రేవోజు సుమంత్ ఇటీవల మరణించగా వృక్షప్రధాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులను అందజేసి పరామర్శించారు. అనంతరం సుమంత్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యాక్షుడు బొమ్మగాని శివకుమార్‌గౌడ్, యువమోర్చా ఉపాధ్యాక్షుడు బండ సుమన్, గ్రామస్థులు నంగునూరి కిరణ్, జాలిగాం బాలంరాజు, ఎడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



దాచారంలో కొనసాగుతున్న హాత్‌సేహాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-గజ్వేల్

రాహుల్ గాంధీ భారత్‌జూడో యాత్రకు అనుసంధానంగా శనివారం గజ్వేల్ నియోజకవర్గంలోని దాచారంలో గ్రామ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రమేష్, రాజీ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగ భృతి, పేదలకు ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి 5 లక్షల రూపాయలు, మూడెకరాల భూమి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్ సి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ కుమార్, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్గర్, కృష్ణారెడ్డి, కర్ణాకర్, దేవేందర్, నాగరాజు, వడ్లకొండ రవీందర్ తదతరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

కవి, రచయిత, గాయకుడు, తెలుగు ఉపాధ్యాయులు, ముఖ్య మంత్రి ఓఎస్డీగా విధులు నిర్వహించి ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన దేశపతి శ్రీనివాస్‌ను చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన చెందిన కవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పండిత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ స్వగృహంలో శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాషాపండితుల సమస్య పరిష్కారానికి సహకారం అందించాలని ఆయన కోరారు. దేశపతి మాట్లాడుతూ పండితుల సమస్యపై సీఎం కేసీఆర్‌కు పూర్తి అవగాహన ఉందని సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళి తనవంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారని కాంతి కృష్ణ తెలిపారు. దేశపతి ని కలిసిన వారిలో పండిత పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, ఘనపురం దేవేందర్, శర్మ ఉన్నారు.

డీఎస్ఓను కలిసిన రేషన్ డీలర్లు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బ్రహ్మ రావును జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూర ప్రకాష్, కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగరి నాగరాజు , గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు అజీజ్ భాయ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు యాదగిరి, నారాయణ, కృష్ణ, యాదగిరి, నగేష్, నరేందర్, నాగభూషణం, నారాయణ రెడ్డి, స్వామి, నర్సింలు, వెంకటేశం, చంద్రం, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా ఐలేని శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నో ఎండ్లుగా మహనీయుల జయంతోత్సవాలను ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన అయా ప్రజా సంఘాల నాయకులు నిర్వహించడం అనవాయితీగా మారింది. అనవాయితీని రూపుమాపేల అంబేడ్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన ఐలేని శ్రీనివాస రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుని రాష్ట్రానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మండలంలోని దళిత, బీసీ, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక యందు ఏఐవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహనీయుల జయంతోత్సవాల కమిటీల నూతన కార్యవర్గ సభ్యులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగ్జీవన్ రావు జయంతోత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా శానగొండ శరత్, కొంపల్లి రాజు, జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ గా పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్, అక్కరవేణి పోచయ్య, అంబేడ్కర్ జయంతోత్సవ కమిటి చైర్మన్‌గా ఐలేని శ్రీనివాస రెడ్డి, లింగాల శ్రీనివాస్‌లను కమిటీల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అంబేడ్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాష్ట్రానికే స్ఫూర్తిదాయకమని మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన జయంతోత్సవ కమిటీల చైర్మన్, వైస్ చైర్మన్లను ప్రజా సంఘాల నాయకులు శాలువా కప్పి సన్మానించారు.మండలంలోని ఎమ్మార్పీఎస్,అంబేడ్కర్ యువజన,మాల మహానాడు,రజక, బీసీ సంఘాల,స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు.

మృతి చెందిన ఉపాధి హామీలో కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.



నవతెలంగాణ-తొగుట

ఉపాధి హామీలో కూలి పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉమ్మ రాజు కుటుంబాన్ని చట్ట ప్రకారంగా ప్రభుత్వం అదుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి డిమాండ్ చేశా రు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తొగుట మండలం జప్తిలింగా రెడ్డి పల్లి గ్రామనికి చెందిన ఉమ్మరాజు రోజు మాదిరిగనే ఉపాధి హామీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమన్నారు. భార్య సుజాత (29), కుతూరు చందనశ్రీ (5), కొడుకు మహేశ్(3) చిన్న పిల్లలున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చట్ట ప్రకారం ఉపాధి పనిచేస్తూ కుటుంబ యజమాని మరణించడం బాధాకరమన్నారు. ఉపాధి హామి చట్టం ప్రకారం మృతుని కుటుంబానికి అందించే పరిహారం త్వరగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎమ్.మైసయ్య, చింత కింది మైసయ్య తదితరులు ఉన్నారు.

విద్యతోపాటు ఆరోగ్యం చాలా ముఖ్యం

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యతోపాటు ఆరోగ్యం చాలా ముఖ్యం అని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమగ్ర శిక్ష సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు హైదరాబాద్ అరుణ యోగ వారి ఆధ్వర్యంలో ఐదురోజుల ఓరియంటేషన్ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులకు ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల వారిలో ఉన్న నైపుణ్యాన్ని మరింత పెంచవచ్చు అన్నారు. ఇప్పుడు అందరూ యోగ ఆదరిస్తున్నారని, ఇక్కడ నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు బోధించడం వల్ల వాళ్లు సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. భవిష్యత్తులో ఆసుపత్రులకు వెళ్ళే అవకాశం ఉండదని, ఎన్ని ఉన్నా ఆరోగ్యం సరిగ్గా లేకపోతే అది ఒక లోపమే అవుతుం దని అన్నారు. ఏసిపి దేవా రెడ్డి మాట్లాడుతూ నాకు వ్యా యామ ఉపాధ్యాయులంటే చాలా గౌరవమని, వ్యాయామ విద్యతో పాటు విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దుతారని అన్నారు. శిక్షణను ఇచ్చిన అరుణ యోగ శిక్షకులు అశోక్ ను విద్యాశాఖ తరపున ఘనంగా సత్కరించారు. 105 మంది వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.

జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారిగా సిహెచ్ బ్రహ్మ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారిగా సి హెచ్ బ్రహ్మ రావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సమాఖ్య అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ఐక్యవేదిక కన్వీనర్ దొమ్మాటి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణులపల్లి చంద్రం, ఈపాస్ విజన్ టెక్ ఇంజనీర్ల బృందం కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈపాస్ క్యాలెండర్‌ను జిల్లా డిసిఎస్ఓ, డీఎం హరీష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లాలో డీలర్లు ఎదుర్కొంటున్న తూకం సమస్యను చర్చించారు. దీనికి డీసి ఎస్, డీఎం ఇద్దరు సానుకూలంగా స్పందించి, పంపిణీ విషయంలో పారదర్శకంగా ఉండే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమాఖ్య కోశాధికారి తాడూరి లక్ష్మణ్, బెజ్జంకి మండల అధ్యక్షులు గూడెం వెంకన్న, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, పర్శ రాములు, అంజన్న , కార్యవర్గ సభ్యులు, ఈపాస్ డిస్టిక్ మేనేజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట వద్దు హుస్నాబాద్ ముద్దు



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని ధర్మారం రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మసిరెడ్డి తండా గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలపాలని గ్రామస్తులు శనివారం గ్రామపంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కన్నపేట మండలానికి 20 కిలోమీటర్ల దూరంలో తమ గ్రామం ఉందని, కనీసం రవాణా సౌకర్యం కూడా లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అక్కన్నపేట మండలంలోని చిట్టచివరి గ్రామమైన మసిరెడ్డి తండాను వెంటనే హుస్నాబాద్‌లో కలపాలని డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యం కోసమే మండలాలు చేస్తారని, ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా మండల కేంద్రాలు ఏర్పాటు చేయడం మంచిది కాదన్నారు. వెంటనే హుస్నాబాద్ లేదంటే నంగునూరు మండలంలో కలపాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ మాలోతు మోహన్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాటోత్ రాజు నాయక్, యూత్ అధ్యక్షుడు మాలోతు రమేష్, రవినాయక్, భీమ్లాల్, రాగటి మహిపాల్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

- సామాజిక తనిఖీలో మండిపడ్డ ఏపీడీ కౌసల్యదేవి



నవతెలంగాణ-నంగునూరు

ఉపాధి హామీ పనుల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతోందని ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం ఏపీడీ కౌసల్య దేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నంగునూరులో 13వ విడత ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక ఏర్పాటు చేశారు. ల్యాండ్ లెవెలింగ్ లో రైతుల అంగీకార పత్రాలు చూపించకుండానే పనులు చేపట్టారని తనిఖీలో వెళ్లడైంది. కోవిడ్ సమయంలో ఉపాధి హామీ కూలీలు హాజరు అయినట్టు చూపించారు, కానీ హాజరు రిజిస్టర్ లో పేరు నమోదు చేయలేదు. మండలంలోని అనేక చోట్ల పనులు చేయకుండానే బిల్లులు చెల్లింపు జరిగినట్లు స్పష్టమైంది. చాలా గ్రామాల్లో ఉపాది హామీ పనుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని ఫిర్యాదులు వచ్చినట్లు తనిఖీలో వెల్లడించారు. ఘనపూర్ గ్రామంలో ముగ్గురు రైతులకు సంబంధించి 2వేల నీలగిరి మొక్కలు నాటినప్పటికీ పని ప్రదేశంలో సామాజిక తనిఖీ సందర్భంగా మొక్కలు లేకపోవడం పట్ల అక్కడ మొక్కలు నాటారా లేదా స్పష్టం కాలేదు. మండలంలో 1 నవంబర్ 2019 నుంచి 31 మార్చి 2022 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చాయి. ఉపాధి హామీ పథకంలో 3669 పని దినాలకు గాను రూ.11.65కోట్ల లేబర్ కాంపోనెంట్ కింద పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో రూ.3.30 కోట్లు మెటీరియల్ ఖర్చుల కింద నిధులు చెల్లించడం జరిగింది .అలాగే రూ.19.95 కోట్ల నిధులు ఉపాధి హామీ కూలీలకు చెల్లింపులు జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ మధ్యాహ్న వరకు నంగునూరు మండలంలోని 24 గ్రామపంచాయతీలు ఉండగా 9 గ్రామ పంచాయతీలకు మాత్రమే సోషల్ ఆడిట్ నిర్వహించారు. మధ్యాహ్నం వరకు గట్ల మల్యాల, కోనాయిపల్లి, పాలమాకుల, మైసంపల్లి, ఘనపూర్, వెంకటాపూర్,దర్లపల్లి,ముండ్రాయి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల విషయంలో జరిగిన సామాజిక తనిఖీలో 36వేల 637 రూపాయల జరిమానాలు చెల్లించేలా సిఫారసు చేసినట్లు ఏపీడీ కౌసల్యాదేవి పేర్కొన్నారు. మిగతా గ్రామాల్లో సామాజిక తనిఖీలు కొనసాగుతున్నాయి. అనేక గ్రామాల్లో ఎంపీడీవో పాస్ ఆర్డర్ లేకుండానే చెల్లింపులు జరిగినట్లు తనిఖీలలో వెల్లడైంది. అన్ని మండలాల్లో పంచాయతీ కార్యదర్శులు మంచిగా పని చేస్తున్నప్పటికీ నంగునూరు మండలంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు బాగోలేదని ఏపీడి కౌసల్యాదేవి అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులను కొత్త సాఫ్ట్ వేర్ లో అప్డేట్ చేయడంలో పంచాయతి కార్యదర్శులు పూర్తిగా విఫలమైనారని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి వి. ప్రభాకర్,సతీష్,అంబుడ్స్ మెన్ హారీఫ్,ఎస్ఆర్పీ ప్రదీప్ కుమార్,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సర్వర్ పాషా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, డీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-మిరు దొడ్డి

గ్రామా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కాలేరు సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో గ్రామాల అభివృద్ధి ఎన్నో జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల చొప్పున ప్రత్యేకమైన నిధులు కేటాయించడం గర్వకారమన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్, జన్నారెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా దేవాలయంలో శ్రీరామనవమి

నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఈ నెల 30వ తేదిన ఉదయం 11.31 గంటలకు కన్నుల పండుగగా షిరిడి సాయిబాబా దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కళ్యాణ మహెూత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బురుపల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఏర్పాటు అభినందనీయం

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ -గజ్వేల్

ఎన్ఎస్ఎస్ క్యాంప్ బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఏడు రోజులపాటు జరిగే ఎన్ఎస్ఎస్ క్యాంపును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు అనేక ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి, ఎంఈఓ సునీత, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి, మండల కో ఆప్షన్ అబ్దుల్ కళాశాల విద్యార్థులు గ్రామస్తులు తదితరులున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ -మద్దూరు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మర్మముల సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశు రాములుగౌడు అన్నారు. శనివారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికారం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు కార్యక్రమంలో సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి రద్దయిన తైబజార్ వేలం పాట

నవతెలంగాణ-దుబ్బాక



2023-24 సంవత్సరానికి గాను తైబజార్ (కూరగాయల మార్కెట్) కు నిర్వహించిన వేలం పాటకు ఆశించిన స్థాయిలో వేలం పాడకపోవడంతో ముచ్చటగా మూడోసారి రద్దయింది. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన శనివారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటకు ఆశించిన స్థాయి(రూ.15 లక్షల కన్నా తక్కువ) లో స్పందన లేకపోవడంతో మూడోసారి వేలాన్ని రద్దు చేసినట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.వరుసగా మూడుసార్లు వేలం పాట రద్దు కావడం పట్ల తీసుకోవాల్సిన చర్యల కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తదుపరి కలెక్టర్ ఆదేశాల మేరకు తైబజార్ వేలం ప్రక్రియ ఉంటుందని కమిషనర్ చెప్పారు.

చలివేంద్రం ఏర్పాటు

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వెల్ తూప్రాన్ రోడ్ సబిస్టేషన్ దగ్గర కేశమైన భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు గుంటుక శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముదిరాజ్ సంఘం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. గజ్వేల్ నుండి తూప్రాన్ ,చేగుంటకు వెళ్లే ప్రయాణికులకు కొంత దాహార్తి తీరుతుందని భావించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత మూడు సంవత్సరాల చలివేంద్రంతోపాటు రాగి జావా, మజ్జిగ తదితర వాటిని పంపిణీ చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాజశేఖర్, భూపతి, నరేష్, పిట్లనరేష్, కాళ్ళబాను , కేశమైన బాస్కర్, బాలచంద్రం, యాదగిరి, పర్వతాలు, మంగళిరాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో సర్పంచ్ తరాల లత మహేందర్ తో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. మీర్జాపూర్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్ధన్నపేటలో పోషణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామం అంగన్వాడీ కేంద్రం-2లో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులుకు పోషకాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, గ్రామ నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు భవాని, సునీత, ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర భట్ల, ఆశా కార్యకర్తలు మమత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవ తెలంగాణ రాయపోల్

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని దౌల్తాబాద్, రాయపోల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని బేగంపేటలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ జిల్లా అధికారి జాన్ వెస్లీ, గ్రామ సర్పంచ్ మద్ద ప్రవీణ్, ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకన్న, లింగం, సత్యం, నాగరాజు, లక్ష్మణ్, మల్లేశం,లక్ష్మి, సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్,ఇప్ప దయాకర్ పశు వైద్యాధికారులు, సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి







నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారిని పార్లమెంట్ నుండి అనర్హత వేటు వేసినందుకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ '2014 సంవత్సరంలో ప్రపంచ సంపన్నుల జాబితాలో 602వ స్థానంలో ఉన్న ఆదానీ ఇటీవల ప్రపంచ సంపన్నుల జాబితాలోకి 2వ స్థానంలోకి ఎలా వచ్చాడు, ఆదానికి కేంద్ర ప్రభుత్వం అండదండలు ఉన్నాయి. ఆదానీ ఆస్తులపై విచారణ చేయడానికి జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని రాహుల్ గాంధీతో పాటు 16 పార్టీలు కోరినప్పటికీ వేయలేదు. పార్లమెంటులో ప్రశ్నించే రాహుల్ గాంధీని సభ్యత్వం నుండి తొలగించి భయపెట్టాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు భయపడే పరిస్థితిలో లేరు. ప్రజా క్షేత్రంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టి రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారానికి తీసుకురావడానికి గట్టిగా పని చేస్తాం' అని తెలిపారు. ఇటీవల కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ జరిపిన పాదయాత్ర విజయవంతమై ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న సందర్భంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుండెల్లో వణుకు పుట్టిందన్నారు. లోకసభలో తరచూ ప్రజా సమస్యలు, అవినీతి అక్రమాలపై అలుపెరగకుండా పోరాడుతున్న రాహుల్ గాంధీని ఎంపీ పదవి రద్దు చేయడం సరికాదన్నారు. సూరత్ కోర్టు పైకోర్టుకు అపిల్ చేసుకోవడానికి 30 రోజుల గడువు ఇచ్చిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఏమి మునిగిపోయిందని 24 గంటల్లోనే ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరంద రవీందర్ రెడ్డి, బొమ్మర శ్రీధర్ ,జలంధర్ రెడ్డి, యాదవ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లేశం, భాస మధు,అన్నబోయిన చంద్రశేఖర్, మమ్ము గౌడ్, వేల్పుల యాదగిరి ముదిరాజ్, భూమయ్య ,షేర్ పల్లి స్వామి, పల్లే అనిల్, చందు, సుమలత,సాజిత్, రంజిత్, మహేష్, శ్రీను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్: అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని పోతారెడ్డిపేట్ గ్రామంలో శనివారం మోడీ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని లోక్ సభా సభ్యత్వానికి రద్దు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా స్వమ్యంలో మోడీ తీరు దురహంకారానికి పరాకాష్ట చేరుకుందని ఆరోపించారు.రానున్న రోజుల్లో మోడీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. సీనియర్ నాయకుడు అక్కపల్లి బాలనర్సా గౌడ్, బోయిని పర్శా రాములు, పోతారెడ్డిపేట్ గ్రామా అధ్యక్షుడు మ్యాదరి కిషోర్, ద్యావర మహిపాల్ యాదవ్ ఉన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్: ప్రజా సమస్యలపై పోరాడే ప్రజల గొంతును నొక్కుతారా? అని గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి ప్రశ్నించారు.

శనివారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై త్రీవంగా ఖండిస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ చిల్లర చేష్టలు మానుకొని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. రెడ్ కార్పొరేట్లకు బ్యాంకు నుంచి అప్పులు ఇప్పించి ఆర్థిక వ్యవస్థను లూటీ చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే గొంతులను ఎంతకాలం నొక్కుతారని ప్రశ్నించారు. నరేంద్ర మోడీకి రోజులు దగ్గర పడ్డాయని మండిపడ్డారు. నరేంద్ర మోడీ వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్కు పెరుగుతున్న ఆదరణ అభిమానాలు చూసి మోడీ ఓర్వలేక పోతున్నారని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, దేవేందర్ రావు, కర్ణాకర్, కృష్ణారెడ్డి, నాగరాజు, అజ్గర్, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిపై డీజిల్ పోసుకొని రైతు ఆత్మహత్యా యత్నం

నవతెలంగాణ కౌడిపల్లి



తన భూమి కబ్జా చేశారని ఆరోపిస్తూ కౌడిపల్లికి చెందిన గొల్ల నాగరాజు మండల కేంద్రమైన కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గొల్లనాగరాజు మాట్లాడుతూ మా నాన్న పేరు ఉన్న భూమిని మరొకరి పేరు మీద కబ్జా చేయటం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇలాంటి సర్టిఫికెట్స్ లేకున్నా లంచం తీసుకుని అధికారులు ఇతరుల పేరు మీద భూమి మార్పిడి చేయటం ఏంటని ఆవేదన వ్యక్తం చేశాడు. 1996 నుంచి కాస్ లో ఉన్న తమ భూమిని 2013లో ఇతరుల పేరు మీదికి మార్చడం అధికారులు మోసాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. 496 బై టు సర్వే నెంబర్ను మూడు సర్వే నెంబర్లు విభజించి వారి పేర్లు మీద పేరు మార్పిడి చేశారు అన్నారు.పోల జయసుధ, పోల లావణ్య, పోల పద్మల పేరు మీద మార్చారు. వారికి ఎలాంటి సర్టిఫికెట్స్ లేకున్నా అధికారులు పేరు మార్పిడి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వారికి చాలా ఆస్తులు ఉన్నప్పటికీ మా భూమి మార్పించుకోవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశాడు. మా దగ్గర సరైన ఆధారాలు ఉంటేనే మాకు ఇవ్వండి లేదంటే ఇవ్వకండి అంటూ అధికారులతో తెలిపారు. ధరణి పోర్టల్ లో చాలా లోసుగులు ఉన్నాయని, ధరణి వచ్చినప్పటి నుంచే అధికారులు లంచాలు తీసుకుంటూ భూములు ఒకరి పేరు మరొకటి తారుమారు చేస్తున్నారని వెంటనే ధరణి మార్చాలని ధరణిలో ఎడిటింగ్ ఆప్షన్ తీసుకువస్తేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని లేదంటే ప్రజలు నష్టపోతారని, నాలా ఆత్మహత్యలు చేసుకుంటూ ప్రాణాలు పోతాయని ఆవేదన వ్యక్తం చేశాడు. 1996లో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమి ఫైనల్ పట్టా ఇవ్వగా దీనిపై మార్గేజ్ లోను కూడా తీసుకున్నాం. కానీ మా అక్కల పెళ్లిళ్లు చదువుల కోసం కొన్ని రోజులపాటు హైదరాబాద్ వలస వెళ్లాం. ఇదే అదునుగా చేసుకొని వారు మా భూమిని అధికారులకు లంచం ఇచ్చి రికార్డులో పేరు మార్పించుకున్నారు. మా నాన్న ఉన్నప్పుడు కూడా ఈ విషయంలో చాలాసార్లు ఆఫీసులు అధికారుల చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదు. నేను కూడా చాలాసార్లు ఎమ్మార్వో, ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ సమస్య పరిష్కరించాలని వెళ్లిన న్యాయం జరగకపోవడంతో నా చావుతోనైనా న్యాయం జరుగుతుందని లీటర్ డీజిల్ తీసుకెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను. వెంట వచ్చిన తల్లి చిన్నమ్మ గారి గొల్ల లక్ష్మి తమకు న్యాయం చేయాలని లేదంటే చావి దిక్కు అంటూ అధికారులను వేడుకున్నారు. మా భూమి మార్పు చేసుకోవడమే కాక అక్రమంగా భూమిలో చుండుతున్నారని ఆమె తెలిపారు. ఈ విషయమై డిప్యూటీ తాసిల్దార్ తారాబాయి వివరణ కోరగా 1996లో చిన్నంగారి గొల్ల దుర్గయ్య కు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమికి డి పట్టా సర్టిఫికెట్ వచ్చింది. 2023మార్చి 20న చిన్నం గారి గొల్ల నాగరాజు మా నాన్న పేరు మీద భూమి మరొకరి పేరు మీదికి మార్చి కబ్జాలో ఉన్నారని తాసిల్దార్ ఆఫీస్ లో దరఖాస్తు పెట్టుకున్నారు. ఎలా మారింది మా నాన్న చనిపోయారు మా అమ్మ లక్ష్మి పేరుమీద చేయాలని అధికారులకు తెలిపారు. దీంతో కబ్జా భూమిలో ఉన్నవారికి భూమిలో ఎలాంటి పనులు చేయవద్దని, దున్నకం కూడా నిలిపివేసి పూర్తిగా క్లియరెన్స్ వచ్చాక పనులు చేయాలని, దీనిపై పూర్తి దర్యాప్తు చేస్తామన్నారు.

మోదీ విధానానికి చరమగీతం తప్పదు

నవ తెలంగాణ -గజ్వేల్



నరేంద్ర మోదీ నిరంకుశ విధానానికి ప్రజలు తప్పక చమరగీతం పాడుతారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చాంబర్లో గజ్వేల్, కొండపాక మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసమే బీజేపీ నాయకుల ఆరాటం తప్ప ఎక్కడా ప్రజల కోణం లేదని విమర్శించారు. కేవలం రాజకీయ లబ్దికోసం మాత్రమే ప్రజల్లో భావోద్వేగాలను,ప్రతిపక్ష పార్టీలను భయాందోళనలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని బీజేపీ భావిస్తుందన్నారు. యువతలో భావోద్వేగాలను రెచ్చగొట్టి బీజేపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, భారస నాయకులు భాస్కర్, స్వామి, కిష్టారెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీలకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

నవతెలంగాణ-నంగునూరు





పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఆదేశానుసారం శనివారం నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్‌లో 9 ఎంఎంపిస్టల్, ఏకే 47, వెపన్స్‌తో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభా ష్ చంద్రబోస్, గజ్వేల్ ఏపీసీ రమేష్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి, ఎస్బి ఏసీపీ రవీందర్ రాజు, జిల్లాలో ఉన్న సీఐలు, ఎస్సైలు, ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొన్నారు. ఏఎస్ఐలు 9 ఎం ఎం పిస్టల్, కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల 303 వెపన్ తో ఫైర్ చేశారు. ఫైరింగ్ చేస్తున్న అధికారుల, సిబ్బంది ఫైరింగ్ విధానాన్ని ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్ర రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్ పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలుందన్నారు. ఆర్ఐలు శ్రీధర్ రెడ్డి, ధరణి కుమార్, ఆర్ఎస్ఐలు కార్తీక్, రంజిత్, రోహిత్, సాయి చరణ్,లు ఫైరింగ్ ప్రాక్టీస్‌లో సూచనలు చేశారు.